"మిస్టర్ గుర్నాథం! నేను అరగంటకంటే ఆగే వ్యవధిలేదు. ఆ ఫైల్సేవో త్వరగా తెప్పించండి"



అన్న ఆఫీసయిగారి ఆజ్ఞకి "యస్సార్" అని జవాబిస్తూనే హెడ్‌క్లార్కు గుర్నాథం హడావుడిపడటం మొదలెట్టాడు. సమయానికి తన ఆఫీసరు క్యాంపు కెళ్ళాడు. ఈ వచ్చినాయన తన బాస్‌కి బాస్. అంటే అచ్చ తెలుగులో ఆయనకి మొగుడు. ఇప్పుడు యేమైనా తేడా జరిగితే తను ఆఫీసు సక్రమంగా మేనేజ్ చేయలేదని, 'రివర్షను ఆర్డర్లు' ఇవ్వటం ఎంతఖాయమో ఈ ఆఫీసర్ని మెప్పిస్తే 'ప్రొమోషన్ ఆర్డర్లు' అమాంతంగా తనని వాటేసుకోవటం అంతకంటె పచ్చి నిజం. ఈ ఆలోచన తలలో ప్రవేశించగానే. ఆఫీసర్ని మెప్పించే మార్గాలకోసం మొదలెట్టాడు. ఛటుక్కున జవాబు మెదడులో మెరవగానే. అతని కళ్ళు ఆఫీసు బంట్రోతు కోసం వెతక సాగాయి. చివరి సీటు గుమాస్తా దగ్గర చేతులు కట్టుకొని, వినయంగా నిల్చున్న రామయ్య తప్ప ఇంకెవరూ కనబడలేదు. మరొక బంట్రోతుని అరగంట క్రితం, ఇంటి నుంచి భోజనం తెమ్మని పంపినట్టు గుర్తుకు రాగానే. అయిష్టంగానే వేరేదిక్కులేక రామయ్యని పిలిచాడు. "చూడు రామయ్యా! ముసలాడివి, నీకు పని చెప్పకూడదనుకున్నా. తప్పటం లేదోయ్! మన ఆఫీసర్ గారి ఆఫీసరుగారు వచ్చారు చూడు! వారికి అర్జంటుగా కాఫీ కావాలోయ్! బ్రహ్మాండంగా ఉండాలి! అందుకని నా సైకిలు తీసుకొని, బృందావన్ హోటలు కెళ్ళి ఫ్లాస్కులో రెండు కాఫీలు పోయించుకొని రా! పావు గంటలో రావాలి! అయ్యగారు అర్జంటుగా వెళ్ళిపోవాలి అంటున్నారు. అర్థమయిందా!" అంటూ జేబులోంచి రెండు రూపాయల నోటు, సైకిలు తాళం చెవి తీసిచ్చాడు. రామయ్య ఏదో చెప్పబోతున్న వాడిలా. సందిగ్ధంగా మొహం పెట్టి, నోరు సవరించుకోసాగాడు. "ఇంకేం మాట్లాడకు! నీవు చెప్పబోయేది ఏమిటో నాకు తెలుసు! ఈ ఎండలో అంత దూరం వెళ్ళలేనంటావ్! అంతేకదా! అందుకేగా నీకు సైకిలిస్తున్నది. నా సైకిలిస్తున్నాను అంటే అర్థమయిందా! ప్రాణం మీదకి వచ్చినా. ఇప్పటి వరకు దాని "హేండిల్ బార్" కూడా ఎవర్నీ తాకనివ్వలేదు. ఇంకేమీ మాట్లాడకుండా చప్పున వెళ్ళి. ఇట్టే వచ్చెయ్! తెలిసిందా?" అంటూ హడావుడి పెట్టి. తరిమాడు. అతన్ని.


**పొన్నపల్లి రామలక్ష్మి**

రామయ్య వెళ్ళి అరగంటయింది. గుర్నాథం అతనికోసం తెగ కంగారుపడి యెదురు చూస్తున్నాడు. కాని అతను రాలేదు. ఇంకా ఫైల్సులో సంతకాలు గీకుతున్న ఆఫీసరుగారు. వాచీ చూసుకొనే ఖాళీలేక టైం చూడలేదు. క్రమంగా ముప్పావు గంటయింది. రామయ్య అంతులేడు. గుర్నాథానికి ఆతృత. కంగారు. కోపం, క్షణక్షణానికీ దేశంలోని ధరల్లా తెగ పెరిగిపోతున్నాయి. హోటలు ఎంతమైలున్నర దూరం ఉంటే మాత్రం, మరీ యింత సేపా? దొంగ వెధవ! ఏమయింది వీడికి? "ప్రొమోషను మాట దేవుడెరుగు! కనీసం కాఫీ నీళ్లు కూడా పోయించలేదనే కసితో రివర్షను ఆర్డర్లు, తప్పవా ఏంటి ఖర్మ! ఈ వెధవ ఇంకా తగలడ్డేం? తన దరిద్రానికి దాపురించినట్టున్నాడు వీడు!" ఇట్లా గుర్నాథం ఆలోచనలతో కుస్తీ పట్టి, ఇక కంగారుని కంట్రోలు చేసుకోలేక. మరొక గుమాస్తా సైకిలు తీసుకొని. ఆఫీసరు గారితో ఏమాటా చెప్పకుండానే బృందావన్ హోటలు దారి పట్టాడు. ఒక్క ఫర్లాంగు దూరం వెళ్ళాడో లేదో యెదురుగా యెండలో చెమ

## స్నేహం

క్రూరుమబ్బులు ఆవరించిన
కటిక చీకటి జీవితంలో
వెన్నెలను ప్రసరింపజేసెడి
వెలుగు వాకిలి స్నేహము!
ఎండి బీటలు వారిపోయిన
గుండె బంజరు భూమినంతను
మమత జలముల పదును చేసెడి
మహా యంత్రము స్నేహము!
మనిషి మనసుకు జ్ఞాపకాలే
మరువజాలని వరాలైతే
ప్రతిక్షణమూ పరిమళించే
పారిజాతము స్నేహము!

—అదృష్టదీపక్



టతో. ఒళ్ళు. గుడ్డలు తడుస్తున్నా ...క్ష్య పెట్టకుండా, ఆయాసపడుతూ, ...నడిపిస్తూ, పరుగులాంటి నడకతో ...సంగా ...రామయ్య: అతన్ని. అతని ...తె...నికున్న ఫ్లాస్కుని చూడగానే. మనస్సు కొంత స్థిమితపడినా. అతను సైకిలు నడిపిస్తూ పరుగెత్తుకొస్తున్న వైనం మాత్రం అర్థం కాలేదు గుర్నాథానికి. రామయ్య దగ్గరకు రాగానే "ఏమయ్యా! మందుకని పంపిస్తే మాసికానికి తిరిగొస్తున్నావ్! ఏం జరిగింది? సైకిలు ట్రబులిచ్చిందా?" అంటూ తెచ్చి పెట్టుకున్న సహనంతో అడిగాడు.

"లేదండీ!"

"మరి? ఆక్సిడెంటు అయిందా!"

"లేదు సార్!"

అన్నిటికిలేదు, లేదు అంటున్నావ్! మరింతసేపు ఏం చేస్తున్నావయ్యా? నిక్షేపంలాటి సైకిలు నడిపిస్తూ ఎందుకు తగలడ్డావ్?"

"మరండీ.... మరేమో నండీ ....నాకు సైకిలండీ తొక్కడమండీ.... మరేమో.... రాదండీ....అందుకని...."

ఆగి ఆగి నిదానంగా చిక్కుముడి విప్పాడు రామయ్య.

"ఓరి నీ అసాధ్యం కూలా! మరి ఆ విషయం ముందే ఎందుక అఘోరించ లేదయ్యా."

"నేను చెప్దామనుకునే లోగానే తమరు తొందర పెట్టేశారు సార్! అందుకని...."

# బంధం

అనుభవాల జ్ఞాపకాలలో
గుండె లోతుల అట్టడుగున
నిలచిన నీ రూపం
అస్పష్టంగా గత జన్మల
బంధాన్ని గుర్తుచేస్తుంది!
నిశ్శబ్ద నీరవ నిశీథిలో
వాన వెలిసిన ఆ రాత్రి
మరువలేని మధుర
స్మృతిగా నిలిచిపోయిందని
ఇన్ని జన్మల తరువాత
జీవితమంటే వసంతమని
నీ రాకతో మళ్ళీ తెలిసింది!

—జి. వి. బి. యస్. మూర్తి

# దీపావళి సిసింద్రీలు మినీ మినీ కథలు

## మావూరి ఎమ్మెల్యే

భుజంగరావుగారు మావూళ్ళో పేరుమోసిన లాయరు ధార్మికుడు.



చేతనైన సాయం అడిగిన వారందరకూ చేయడం ఆయన ప్రత్యేకత. మధ్య తరగతి వాళ్ళందరకూ ఆయన మంచివాడైతే, బీదా బిక్కీ ఆయన్ను దేవుడంతటి వాడంటారు. ప్రజల్లో ఇంతటి పేరున్నవాడు ఎన్నికల్లో ఎందుకు నిలబడకూడదూ అనుకున్నారు ఆయన స్వజనం. సరే. అనేక మంది ఒత్తిడి మీద ఎన్నికల్లో నిలబడ్డాడు. అందరిలా కాకుండా తాను ఎన్నికైతే హైదరాబాదు లోనే ఉండిపోకుండా, స్వగ్రామంలో ఉండి ప్రజల కష్టసుఖాలు విచారిస్తానన్నాడు. అసెంబ్లీలో గ్రామ సమస్యల మీద హడావుడి చేసానన్నాడు. వాగ్దానాల మూలంగానో మరి ఆయనకున్న పేరు మూలంగానో గెల్చేడు.

స్వతహాగా నిజాయితీ అయినవాడు కాబట్టి, వాగ్దానాలు నిలుపుకోవడానికి ప్రయత్నించాడు. అసెంబ్లీ సమావేశ సమయాల్లో తప్పితే వూళ్లోనే ఉండేవాడు. కాని సమస్యలు అప్పుడే మొదలయ్యాయి. ఉద్యోగాలు వేయించమనో. సెక్రటేరియట్‌లో పనులు చేసిపెట్టమనో. వచ్చే వాళ్ళే కాకుండా. రోడ్డు మీద వేసుకున్న పశువుల పాక మునిసిపాలిటి వాళ్లు పీకేశారనో. బిల్లు కట్టనందుకు కరెంటు కనెక్షను పీకేశారనో. కూడా వచ్చి వాకిట్లో

పాండి

కూర్చోడం మొదలెట్టారు. పనులు జరగని వాళ్ళు ఆయన్ను గురించి నిందా ధోరణిలో మాట్లాడ్డం మొదలైంది.

పేరు పూర్తిగా పోకుండానే జాగ్రత్త పడటం మంచిదిగా. వూరుకు రావడం తగ్గించాడు. ఎలక్షన్‌లో గెలిచే పార్టీ టిక్కెట్టు సంపాయించడంలోనే ఆయన కృషి అంతా ఇప్పుడు. ఎలక్షన్లలోనో మరెప్పుడో కనిపించినపుడు మా వూరు వాళ్ళు దూరపు చుట్టం కనిపించినంత సంబరపడతారు. భుజంగ రావుగారి పిల్లలు మావూరి వాళ్ళు కాకపోయినా— వాళ్ళు వరుసగా నాలుగు సంవత్సరాలు ఇక్కడ చదువుకోలేదు మరి— వూళ్ళో చాలా మందికి ఆయన కనపడి సంవత్సరాలు గడుస్తున్నా. మావూరి దేవుడు భుజంగ రావే! ★

